





విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజా సంక్షేమానికే పెద్దపీట



జాతీయ జెండాను ఎగురవేస్తున్న రమేష్‌రెడ్డి

- ఆరు గ్యారెంటీల అమలుకు ప్రత్యేక కృషి
- ఇప్పటికే ఉచిత బస్సు, రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు రైతులకు రుణమాఫీ అమలు
- జిల్లాలో 1,42,957 ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులు
- 1 కోటి 80లక్షల మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం
- కొత్త రేషన్‌కార్డుల జారీకి మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు
- గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు కృషి
- తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

కామారెడ్డి(ఆంధ్రజ్యోతి)/కామారెడ్డి టౌన్, ఆగస్టు 15: తెలంగాణ రాష్ట్రమంటేనే సంక్షేమ రాష్ట్రమని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమంటేనే సంక్షేమ రాష్ట్రంగా దేశ వ్యాప్తంగా కీర్తి గాంచిందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొలువుతీరిందని, ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం అందుబాటులో ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలతో జాతీయస్థాయిలో ప్రశంసలందుకుంటుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని చదివి వినిపించారు.

వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల శాఖలో మెరుగైన అభివృద్ధి

ప్రస్తుత వర్షాకాలంలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం కురువగా వివిధ రకాల పంటల సాగు విస్తీర్ణం 5లక్షల 13వేల 752 ఎకరాలు కాగా 3లక్షల 80వేల 727 ఎకరాల్లో సాగు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి వ్యవసాయ అభివృద్ధికి రైతుల సంక్షేమాన్ని మెరుగు పరచడానికి పంట రుణాల మాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా గుర్తించిందని అన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ కార్యాకలాపాలు స్థిరంగా ఉండేలా చూడడానికి రాష్ట్రంలో రైతుల కోసం పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో 1లక్ష రుణం వరకు 49వేల 540 కుటుంబాలకు రూ.231 కోట్ల 12లక్షల రుణమాఫీ కావడం జరిగిందని అన్నారు. ఇదేవిధంగా రెండో విడతలో 1లక్ష 50వేల రుణం వరకు 24వేల 816 రైతు కుటుంబాలకు 211కోట్ల 71లక్షల రుణమాఫీ కావడం జరిగిందని అన్నారు. గత మార్చి నెలలో కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుందని జిల్లా మొత్తంలో 10,328 ఎకరాలలో వివిధ పంటలు నష్టపోగా మొత్తం 9107 ఎకరాలలో రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాలలో రూ.10కోట్ల 32లక్షల 81వేలను ప్రభుత్వం జమ చేసిందని అన్నారు. రైతుభరోసా కింద 2023-24 యాసంగిలో 3లక్షల రైతుల ఖాతాలో 260కోట్ల 48లక్షల 38వేలను జమచేశారని అన్నారు. గత యాసంగిలో పండిన 3లక్షల 23వేల 155 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 350 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసి 710కోట్ల 69లక్షల రూపాయలను 70వేల 104 మంది రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో 24 గంటల్లో జమ చేశారని తెలిపారు. 55 పీఏసీఎస్‌ల ద్వారా ప్రస్తుత వానాకాలంలో 8 వేల 572 టన్నుల వివిధ రకాలైన ఎరువులను 990 క్వింటాళ్ల వరి విత్తనాలు, 4వేల 51 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు రాయితీపైన రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రైతు బీమాకు 1లక్ష 93వేల 768 మంది రైతులు బీమాకు అర్హత కలిగి ఉన్నారని రైతు ఏ కారణంగానైన మరణించినట్లయితే రూ.5లక్షలను వారి నామినీల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటవైపునకు మళ్లించుటకు గ్రామీణ ఉపాధిహామీ, ఉద్యానవనశాఖ ద్వారా రాయితీపై పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించడం, జిల్లాలో 6,589 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 200 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. మంజీరా ఎత్తిపోతల పథకంలో 40వేల 768 ఎకరాల్లో సాగునీరు అందించుటకు 476 కోట్ల 25లక్షల అంచనా వ్యయంతో మంజీరా ఎత్తిపోతల పథకంను నిర్మించుటకు పరిపాలన ఆమోదం ఇవ్వటం జరిగిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజీ 22 కింద జిల్లాలో 1లక్ష 84వేల 554 ఎకరాలకు సాగు నీరు అందించుటకు 1446 కోట్ల 48లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 452 కోట్ల 27లక్షల విలువగల పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

రేషన్ కార్డుల జారీకి చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వస్తుందని అన్నారు. జిల్లాలో ఆహార భద్రత పథకం కింద 2లక్షల 53 వేల 284 రేషన్‌కార్డుల ద్వారా నెలకు 5వేల 462 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్‌కార్డుల జారీ గురించి ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఉప సంఘం సూచనల ద్వారా అర్హులకు కొత్త రేషన్‌కార్డులు జారీ చేయబడునని అన్నారు. మహాలక్ష్మీ పథకం కింద పేద ప్రజలకు ఇబ్బందులు కల్గవద్దని రూ.500లకే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 1,42,957 మంది వినియోగదారులకు 2లక్షల 48వేల 316 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 7 కోట్ల 17 లక్షల సబ్సిడీ అందిస్తుందని అన్నారు. చేయూత పథకం కింద జిల్లాలో అన్ని రకాల పింఛన్‌లు కలిపి 1లక్ష 65 వేల 670 మంది పింఛన్ లబ్ధిదారులకు ప్రతినెల 37 కోట్ల 4లక్షల 85 వేలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య సంక్షేమానికి జిల్లా కేంద్రంలోని టీహబ్‌లో 56 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడునని జనవరి-2024 నుంచి రూ.3కోట్ల 95 లక్షల విలువగల 1లక్ష 18 వేల రోగ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద గతంలో 5లక్షల వరకు ఉన్న వైద్యఖర్చుల పరిమితిని ప్రస్తుతం రూ.10లక్షల వరకు పెంచడం జరిగిందని, అదనంగా ఆరోగ్యశ్రీ పరిధిలో 163 వ్యాధుల చికిత్సలను చేర్చి మొత్తం 1672 వ్యాధులకు చికిత్సలను అందిస్తూ పేద ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కార మార్గం చూపించామని అన్నారు. జిల్లాలో 7 వేల 911 మంది నిరుపేదలకు శస్త్రచికిత్సలు, చికిత్స గురించి రూ.13కోట్ల ఖర్చు చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరాట ఈ ఒక్క సంవత్సరంలోనే 4లక్షల 50 వేల గృహాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ పథకం కింద నియోజకవర్గంలో 3500 గృహాలు నిర్మిస్తామన్నారు. మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందని, మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైన ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1 కోటి 80లక్షల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని అన్నారు. దీని ద్వారా మహిళలకు 59.65 కోట్ల లబ్ధి చేకూరిందని తెలిపారు.

విద్య, విద్యుత్‌శాఖలలో పురోగతి

ఎన్నో ఏళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేక బాధపడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి, సమాజంలో అట్టడుగు వర్గాలు విద్య అభ్యసించే పాఠశాలలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. దానిలో భాగంగానే జిల్లాలో 900 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించి, 1130 మంది ఉపాధ్యాయులకు బదిలీలు చేయడమైందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పరిచి 22 కోట్ల రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పించుటకు పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 86 వేల 611 మంది విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులను అందించామన్నారు. ఇక విద్యుత్ శాఖలో గత ఆర్థిక సంవత్సరంలో 3471 నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌ల మంజూరుకు 1050 3 ఫేజ్ 25కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను 24 కోట్ల 30లక్షల రూపాయలతో ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా జిల్లాలో 24 గంటల ఉచిత కరెంటును 1లక్ష 9 వేల 436 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు అందించడం జరుగుతుందని అన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని జిల్లాలో ఇప్పటివరకు 1లక్ష 56 వేల 670 గృహ విద్యుత్ కనెక్షన్‌లకు జీరో బిల్లులు జారీ చేశామన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం 4 కోట్ల 84 లక్షల రూపాయల సబ్సిడీ అందజేసినట్లు తెలిపారు.

ప్రజాఆరోగ్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం స్వచ్ఛదనం-పచ్చదనంలో ఆగస్టు 5 నుంచి 9 వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల్లో శానిటేషన్ పనులు, ప్రభుత్వ సంస్థలను శుభ్రపరచడం, తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయడం, వాననీటి నిల్వ పద్ధతులపై అవగాహన కల్పించడం, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం మొదలగు పనులు నిర్వహించామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పరిశుభ్రతపైన అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీల్లో వన మహోత్సవంలో భాగంగా 2లక్షల 5వేల మొక్కలు నాటామన్నారు. తాగునీరు సరఫరా గురించి అమృత్ 2.0 కింద 179 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేశామన్నారు. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గత సంవత్సరంలో పడిన వర్షాల కారణంగా దెబ్బతిన్న 23 రహదారుల మరమ్మతులకు 60 కోట్ల మంజూరు అయిందని, అదేవిధంగా వర్షకాలంలో 19 చోట్ల దెబ్బతిన్న పాత వంతెనల పునర్ నిర్మాణానికి 42 కోట్లు మంజూరు అయినవని తెలిపారు. పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా వివిధ గ్రాంట్ల కింద 5660 పనులకు 624 కోట్ల 39లక్షల రూపాయల నిధుల మంజూరు చేయగా, 2960 పనులు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా పోలీసు శాఖ ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ కార్యక్రమాల ద్వారా పని ప్రదేశాల్లో పని చేస్తున్న 85 మంది చిన్నపిల్లలను వారి తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా చేర్చామన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ల వివరాలు తెలుసుకుని 559 విలువైన ఫోన్లను తిరిగి బాధితులకు అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ సింధూశర్మ, అటవీశాఖాధికారి నిఖిత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి





శకటాల ప్రదర్శన



స్టాళ్ల ప్రదర్శన



మొక్కల ప్రదర్శన

ఖరీఫ్ సాగుకు పోచారం ప్రాజెక్టు నీటి విడుదల



పోచారం ప్రాజెక్టు నీటిని విడుదల చేస్తున్న అధికారులు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 15 : ఖరీఫ్ పంట సాగు కోసం పోచారం ప్రాజెక్టు నీటిని గురువారం అధికారులు విడుదల చేశారు. జిల్లా నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్ఈ విద్యావతి, ఈఈ మల్లేష్, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్‌లు ఆయకట్టు రైతులతో, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. పోచారం ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు (1.820 టీఎంసీలు) కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 16 అడుగులు (1.143) నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అధికారులు నీటిని విడుదల చేశారు. సుమారు వంద క్యూసెక్కుల నీటిని అధికారులు ప్రధాన కాలువ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన 10,500 ఎకరాల సాగు భూములకు ప్రస్తుత ఖరీఫ్‌లో నాలుగు విడతలుగా పోచారం ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో విడతకు 0.25 టీఎంసీల నీరు అవసరముంటుందన్నారు. నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని, నీటిని వృథా చేయొద్దని ఆయన కోరారు. పోచారం ప్రాజెక్టు ఆధునీకీకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు కట్ట వద్దకు వెళ్లేందుకు 9.9 లక్షల రూపాయలతో మొరం రోడ్డును వేసినట్లు ఆయన తెలిపారు. ఇటీవలే రోడ్డు పనులు పూర్తి కాగా ఆయన రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈ విద్యావతి, ఈఈ మల్లేష్, డీఈఈ వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, స్థానిక తహసీల్దార్ లక్ష్మణ్, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకర్, ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌గౌడ్, గంగారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, రాగుర్, ఇమాం, సుధాకర్, సామెల్, వెంకట్, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

ఎల్లారెడ్డి, ఆగస్టు 15 : జనాబా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కుల గణన చేశాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని, లేదంటే గ్రామ స్థాయి నుంచి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వీకేవి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎన్నడూ 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడలేదని జనాబా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ తమను సంప్రదించకుండానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లను పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

మూడో విడత అర్హులైన రైతులు 17,543

- రూ.212కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- మూడో విడత రైతుల జాబితాను ప్రకటించిన ప్రభుత్వం
- మూడు విడతల్లో 91 వేల మంది రైతులకు లబ్ధి

కామారెడ్డి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రైతు రుణమాఫీ గురువారం ప్రకటించింది. ఇప్పటికే రెండు విడతల్లో రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసింది. రూ.2లక్షల లోపు రుణాలు ఉన్న రైతుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలో మూడో విడత కింద 17,543 మంది రైతులు అర్హులుగా గుర్తించింది. వీరి రుణమాఫీకై రూ.212.52కోట్లు నిధులను విడుదల చేసింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని మూడు విడతలుగా పూర్తి చేసింది. మూడో విడతకు సంబంధించిన రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో నేడో, రేపు ప్రభుత్వం జమ చేయనుంది.

మొత్తం 91,899 మంది రైతులకు రుణమాఫీ

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతుల రుణమాఫీ చేపట్టింది. గత 20 రోజుల నుంచి మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ చేపట్టింది. లక్షలోపు రుణాలు తీసుకున్న రైతులకు మొదటి విడత కింద రూ.1.50లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులకు రెండో విడతలో రూ.2లక్షలలోపు తీసుకున్న రుణాలకు మూడో విడతలో మాఫీ చేసింది. ఇలా మూడు విడతల్లో జిల్లా వ్యాప్తంగా 91,899 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. ఇందుకు గాను ప్రభుత్వం రూ.655.37కోట్ల నిధులను విడుదల చేసింది. మొదటి విడతలో 49,540 మంది రైతులకు రుణమాఫీ కాగా ఇందుకు రూ.231.13 కోట్లు విడుదల చేసింది. రెండో విడతలో 24,816 మంది రైతులకు రుణమాఫీ చేయగా ఇందుకు గాను రూ.211.72 కోట్లు విడుదల చేయగా, మూడో విడతలో 17,543 మంది రైతులకు రుణమాఫీ చేయగా ఇందుకు గాను రూ.212.52 కోట్లు నిధులను విడుదల చేసింది. మూడో విడత రుణమాఫీ నిధులు వచ్చే రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమకానున్నాయి. అయితే ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నప్పటికీ చాలా మంది అర్హులైన రైతులకు మాఫీ కావడం లేదని విమర్శలు వస్తున్నాయి. అర్హులైనప్పటికి జాబితాలో తమ పేర్లు లేవని రైతులు బ్యాంక్‌ల చుట్టు, వ్యవసాయశాఖ అధికారుల చుట్టు తిరుగుతున్నారు.

సేల్స్ రంగంలో రాణించాలనుకునే యువతి, యువకులకు మంచి అవకాశం
మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే



ఆసక్తి, ఉత్సాహముగల అభ్యర్థులకు సేల్స్ రంగంలో... మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.
- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ. 200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.
- ప్రయాణపు ఖర్చులు అదనంగా ఇవ్వబడును.

-: అర్హతలు :-
- 19 సం॥రాల నుండి 25 సం॥రాల మధ్య ఉండాలి
- తెలుగు అనర్గళంగా మాట్లాడగలగాలి.
- పదవ తరగతి పాస్/ ఫెయిల్, ఆపైన

-: పనిచేయవలసిన ప్రాంతం :-
కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్ ప్రాంతాలలో

ఇంటర్వ్యూ తేది : 16-08-2024
సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి 2.00ల వరకు

-: సంప్రదించవల్సిన చిరునామా :-
ఆంధ్రజ్యోతి కార్యాలయం
మంజీరా డిగ్రీ కాలేజ్ ఎదురుగా, ప్రియా డిలక్స్‌రోడ్, కామారెడ్డి
సెల్: 90322 16482, 99854 11454

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 15:స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన వేడుకలలో జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి ఉప్పొంగేలా విద్యార్థులు నృత్యాలు చేస్తు వీక్షకులను ఉత్సహపరిచారు. మొదట పల్వంచ జడ్పీహెచ్ఎస్ విద్యా ర్థులు, కామారెడ్డి బీసీ బాలికల వసతి గృహ విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ గంజ్ పాఠశాల, రెడ్డిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నృత్యాలు చేశారు.కాగా మధుర లాబన హోరియా నృత్యాన్ని ప్రత్యేకంగా ప్రదర్శిం చారు. మాచారెడ్డి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు యోగసనాలు వేసిన తీరును అందరిని మంత్ర ముగ్ధులనుచేశాయి. చిన్నారులు వివిధ రకాల ఆసనాలతో అద్భుత ప్రదర్శన ఇవ్వడంతో తెలంగాణ టూరిజం డెవ లప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకటర మణారెడ్డి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్,ఎస్పీ సింధూశర్మలు ప్రత్యేకంగా వారి వద్దకు వచ్చి ఆ సమూహ సభ్యులను అభినందించి ప్రశంస పత్రాలు, అవార్డు అందించారు. మిగిలిన విద్యార్థులకు ప్రశాంసపత్రాలు,అవార్డులు అందించారు.







ఖిల్లా రామాలయాన్ని సందర్శించిన ఎల్వీ ప్రసాద్ వైద్యశాల బృందం

డిచ్‌పల్లి, ఆగస్టు 15: చరిత్రాత్మక ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంను గురువారం నిర్మల్ జిల్లా ముథోల్ కు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సభ్యులు సందర్శించారు. రామాయంపై ప్రత్యేక పూజలు చేసిన వైద్య సిబ్బంది ఆలయ చరిత్రను నిర్మాన కట్టడాలను ప్రదాన అర్చకులు వివరించారు. ఆలయ నిర్మాణం చూసి సభ్యులు మంత్రముగ్ధులు అయ్యారు.



MASS MAHA BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

శాంతి 70ఎంఎం - నారాయణగూడ | ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

DOUBLE BLOCK BUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 | ఎఎంబి -గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.25,3.55,7.15,10.05

SUPER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 6.15,9.15 | పెన్వేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.30pm | స్వప్న 70 - కాటెదాన్ 9.00pm

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 7.05pm | PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.40pm | టివోలి - సికింద్రాబాద్ 7.30pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.20pm | PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 7.55pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.45pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.40,7.20,10.25 | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.30pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30,10.40
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50pm | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.40pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40,7.30,10.35
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.35pm | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.30pm | ఏషియన్ రాధిక - కాప్రా 4.35,10.35
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.50,10.50 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.45

GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ | పెన్వేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటెదాన్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం



శ్యామ్‌సుందర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

పెర్కిట్, ఆగస్టు15: 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆర్మూర్ పట్టణంలో స్వాతంత్ర్య సమర యోధులు ఏలేటి శ్యామ్‌సుందర్‌రెడ్డిని బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్‌రెడ్డి స్వాతంత్ర్యం కోసం పోరాడిన అంశాలను బీజేపీ నాయకులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, ఆర్మూర్ పట్టణ ప్రధానకార్యదర్శి పులి యుగంధర్, ఉపాధ్యక్షుడు దోండి ప్రకాష్, కార్యదర్శి కిరణ్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు బాశెట్టి రాజ్‌కుమార్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు కలిగోట ప్రశాంత్, గిరిజనమోర్చ పట్టణ అధ్యక్షుడు కేలోత్ పీర్‌సింగ్‌నాయక్, తోగర్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు. అలాగే జర్న లిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాలనీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సామాజిక సేవకుడు అబ్దుల్‌హుస్సేన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు కొక్కెర భూమన్న, సభ్యులు గడ్డం శంకర్, ఎల్‌టి.భూమన్న, ఎర్రభూమయ్య, రాజు, నరహరి, సాయన్న, అరుణ్, ప్రవీన్, సతీష్, పాల్గొన్నారు.

రేపు హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బోధన్ బంద్

బోధన్‌రూరల్,ఆగస్టు15: శనివారం బోధన్‌లో హిందు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని హిందు సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగతున్న దాడులను నిరసిస్తూ శనివారం బంద్‌కు పిలుపునిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్‌ల కోసం జరిగిన నిరసనలు క్రమంగా అక్కడ మైనారిటీలుగా ఉన్నా హిందువులపై హత్యలు, అత్యాచారాలకు దారి తీయడం జరిగిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం బోధన్ బంద్‌కు విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు సహకరించాలని కోరారు. శనివారం సాయంత్రం 6గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ కార్యక్రమం ఉంటుందని హిందు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందు సంఘాల ఐక్య వేదిక నాయకులు సుధాకర్ చారి, బాలరాజు, రామరాజు, వినోద్, గోపికిషన్, లక్ష్మణ్ చౌహాన్, కుషల్ పటేల్, పులి సాయిలు, వాసు, హరికృష్ణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి'లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో గల 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో బ్యూరో ఇన్‌చార్జి పి.సంపత్‌రావు, ప్రొడక్షన్ ఇన్‌చార్జి శంకరాచారి, టెక్నికల్ ఇన్‌చార్జి నరేష్ చౌదరి, సబ్ ఎడిటర్లు నర్సింహారావు, సుభాష్ చంద్ర, సీనియర్ ఫొటో గ్రాఫర్ రతన్‌కుమార్, ఆర్‌సీ ఇన్‌చార్జి ఆంజనేయులు, హెచ్‌ఆర్ రవి, స్టోర్ ఇన్‌చార్జి భూమేష్, సెక్యూరిటీ సిబ్బంది సాజిద్, కిషన్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్





వాడవాడలో స్వాతంత్ర్య వేడుకలు

ఎడపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధన్వాల్, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ప్రదీప్, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి శంకర్ నాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, ప్రభుత్వ, ప్రైవేట్, ఆయా కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాలలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రెంజల్ : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ పార్టీల కార్యాలయాల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దాసరి శ్రావణ్ కుమార్, రెంజల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సాయన్న, వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు క్రీడపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, మాజీ జడ్పీటీసీ, బోధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు రమేష్‌కుమార్, జావీదోద్దీన్, సవిత, సునీత నర్సయ్య, జాదవ్ సునీత బాబునాయక్; వికార్ పాషా, సాయిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తిరుమల, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో లావణ్య, ఎంఆర్‌సీ భవనంలో ఎంఈవో ఆంధ్రయ్య, ఐకెపీ కార్యాలయంలో ఏపీఎం ప్రమీల పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవీన్‌కుమార్, కేజీబీవీలో ప్రత్యేక అధికారిణి స్వప్న, భారతమాత విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ముత్యాల రాములు, గిర్మాజీ గోపి పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పాలెం, తిమ్మాపూర్, శెట్‌పల్లి, తదితర గ్రామాల్లో గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పతాకావిష్కరణ చేశారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. జక్రాన్‌పల్లి తహసీల్దార్ కిరణ్మాయి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారిణి దేవిక, విద్యవనరుల కేంద్రంలో ఎంఈవో శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సీహెచ్. తిరుపతి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రవీందర్, పశువుల కార్యాలయంలో పశువైద్యాధికారి శిరీష, ఐకెపీ కార్యాలయంలో ఏపీఎం రవీందర్‌రెడ్డిలు, మునిపల్లి, బ్రహ్మణ్‌పల్లి, కొలిప్యాక్ సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్‌లు ఎం.సాయిరెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, అన్వేష్‌రెడ్డి, నాగ శ్రీనివాస్, జాతీయ జెండాలను ఎగురవేశారు.. అలాగే అన్ని గ్రామాల్లో పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల్లో ప్రధానోపాధ్యాయుల జాతీయజెండాలను ఎగురవేశారు. పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

మాక్లూర్: మండలంలోని 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాల యం, ప్రాథమిక సహకార సంఘం, శ్రీచంద్ర టెక్నో స్కూల్‌తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు పలు వేషాదారణ, నృత్యప్రదర్శనతో ఆహుతులను ఆకట్టుకున్నారు

నలంద పాఠశాలల్లో ..

పెర్కిట్, ఆగస్టు 15 : మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల నలం ద పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కృతిక నృత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ఎంతగానో అలరించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగ ర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు

ముప్కాల్, ఆగస్టు15: బాల్కొండ నూతన ఎస్సై బి.నరేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై యాసిర్‌అర్ఫాత్ నిజామాబాద్ రెండవటౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా నరేష్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. గతంలో బజార్‌హత్నూర్ నుంచి బదిలీపై రాగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేస్తానని, అందరి సహకారంతో చట్ట పరిధిలో పని చేస్తానని అన్నారు.

వేల్పూర్: వేల్పూర్ నూతన ఎస్సైగా నాగనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన వినయ్‌కుమార్ నవీపేట్ ఎస్సైగా బదిలీ వెల్లడంతో బోదన్‌రూరల్ ఎస్సై విధులు నిర్వహించిన నాగనాథ్ బదిలీపై వేల్పూర్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు.

ఆర్మూర్‌రూరల్: భీమ్‌గల్ ఎస్సైగా జి.మహేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన హరిబాబు నందిపేటకు బదిలీ కాగా ఆయన స్థానంలో నిజామాబాద్‌రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన మహేష్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో సంచరించే అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఏర్గట్ల : ఏర్గట్ల మండల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బి రాము గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలిలో భాగంగా భోత్ పోలీస్ స్టేషన్ నుండి ఏర్గట్లకు వచ్చిన ఎస్సై బి రాము మాట్లాడుతూ మండలంలో నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

కమ్మర్‌పల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నరేందర్

కమ్మర్‌పల్లి, ఆగస్టు 15: కమ్మర్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షుడుగా కమ్మర్‌పల్లికి చెందిన కొంటికంటి నరేందర్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గ్రామశాఖ సభ్యుల సమావేశం పార్టీ కార్యాయలంలో మండల పార్టీ అద్యక్షుడు రేగుంట దేవేందర్ అదక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామశాఖ అద్యక్షుడి బాద్యతలు నరేందర్ అప్పగించారు.,ఈ సందర్భంగా నరేందర్‌ను శాలువకప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్, నాయకులు కోరె నర్సయ్య, మురళి, సంత రాజేశ్వర్, బద్రి, సుభాష్ గౌడ్, సుమన్, హరీష్, కొత్తపల్లి రఘు, అశోక్, ఓంకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న దృశ్యం

రుద్రూరు, ఆగస్టు 15 : రుద్రూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రతిభ గల విద్యార్థులకు గురువారం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ అంబేద్కర్ విద్యజ్యోతి స్కాలర్‌షిప్‌ను మెరిట్ విద్యార్థులకు అందజేసినట్లు కెనరా బ్యాంకు మేనేజర్ ఈరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో మృతుల కుటుంబాలకు పరామర్శ

జక్రాన్‌పల్లి, ఆగస్టు15: మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామంలో గురువారం మృతుల కుటుంబాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి పరామర్శిం చారు. బీజేపీ నాయకులు జంగం గోపి గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ నాయకులు ఉట్నూర్ గంగా ధర్ తండ్రి ఇటీవల మరణించగా ఆయ న కుటుంబ సభ్యులను, బూత్ కమిటీ అధ్యక్షుడు మోహన్ తల్లి మృతి చెంద గా ఆయన కుటుంబసభ్యులను పరా మర్శిం చారు.అనారోగ్యంతో చికిత్స పొం దుతున్న పార్టీకార్యకర్త అశోక్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పరా మర్శించారు. ఆయన వెంట మండల బీ జేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నా యకులు జగడం పోశన్న, కొప్పు రా జేం దర్, అశోక్, తిరుపతిరెడ్డి, కిషన్‌నా యక్, పృధ్వీ రాజ్,వీడీసీకార్యకర్తలు ఉన్నారు.

తల్వేదలో అన్నదానం

నందిపేట, ఆగస్టు15: నందిపేట మండలంలోని తల్వేద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయిబాబా మందిరంలో అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్వేద గ్రామశాఖ కార్యవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ముప్కాల్, ఆగస్టు15: ముప్కాల్ మండల కేంద్రంలోని గంగామణి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో తోటి విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు.కరోనా సమయంలో గంగామణి భర్త చనిపోగా ఇటీవల అనారోగ్యంతో గంగామణి(లావణ్య) మృతి చెందారు. దీంతో వారి కుటుంబానికి బాసటగా నిలిచిన ఫత్తేపూర్ పాఠశాల 1996- 97బ్యాచ్ పూర్వవిద్యార్థులు రూ.26వేల 500నగదును అందజేశారు. మాజీఎంపీపీ జోగు నర్సయ్య, గణేష్, నవీన్, ప్రవీన్, సాయిరెడ్డి, గంగరాజ్యం, గోవర్ధన్, రాజేందర్, రాజేశ్వర్, వినోద, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కాలువలో పడి యువకుడి మృతి

మెండోర, ఆగస్టు15: మండల కేంద్రానికి చెందిన గుంటి రవి(36) కాకతీయ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. మృతుడు రెండు రోజులుగా ఇంటికి రాక పోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు మృతుడి ఆచూకి కోసం ఆరా తీయగా గురువారం ఉదయం కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ శివారులో కాకతీయ కాలువతో మృతుడి మృతదేహం లభ్యమైనట్టు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి మృతితో మెండోరలో విషాద చాయలు అలుముకున్నాయి.

కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హన్మంతు

కోటగిరి,ఆగస్టు15: కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గైక్వాడ్ హన్మంత్‌ను నియమిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. చైర్మన్‌గా హన్మంతు(సుంకిని), వైస్ చైర్మన్ అనిల్ కుమార్(కోటగిరి), సభ్యులుగా శ్రీకాంత్, హమీద్, శంకర్, యశ్వంత్, హైమద్, పావని, గంగారాం, జగన్నాథ్ రావు, శంకర్,రవి కిరణ్, శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు.

వాలీబాల్ పోటీల విజేతలకు నగదు బహుమతి

ఏర్గట్ల, ఆగష్టు 15: 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు గురువారం నగదు బహుమతులు అందజేశారు. అందులో భాగంగా ప్రథమ జట్టుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ 3వేలు, ద్వితీయ జట్టుకు తుపాకుల శ్రీనివాస్ గౌడ్ 15 వందలు, తృతీయ జట్టుకు నితిన్ భూపతి రాజ్ వెయ్యి రూపాయలు అందజేశారు.

దూదిగాం మాజీసర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

మెండోర, ఆగస్టు15: మండలంలో దూదిగాం గ్రామ మాజీసర్పంచ్ పసుల సుజాత శ్రీని వాస్ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని, నియోజకవర్గంలో ముత్యాల సునీల్‌కుమార్ నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరికల రాజారెడ్డి, శీను,రఫీ,రాజేంధర్,కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

రుద్రూరు, ఆగస్టు 15 : చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రూరు మండలం అంబం గ్రామానికి చెందిన కౌలడి నర్సయ్య (76) అనే వృద్ధుడు ఈనెల 13వ తేదిన తన ద్విచక్ర వాహనం (ఎక్సెల్)పైన చిక్కడ్‌పల్లి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో తలకు, చేతులకు, కాళ్ళకు గాయాలయ్యాయి. వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కూతురు పాపవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చేపలు పట్టేందుకు వెళ్లి ఒకరి మృతి


రుద్రూరు,ఆగస్టు 15: చేపలు పట్టేందుకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రూరు మండలంలోని రాయకూర్ గ్రామ చెరువులో ఎర్రోళ్ళ నారాయణ (38) బుధవారం రాత్రి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు చేపల వలకాళ్లకు చుట్టూకుని నీటిలో మునిగిపోయి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. గురువారం మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.

కల్లూర్‌లో విద్యాజ్యోతి ఉపకార వేతనాల పంపిణీ

కోటగిరి,ఆగస్టు15: పొతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో గురువారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్ షిప్ పథకం కింద విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ఉమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీపై వచ్చిన ఆరోపణలు నిరాధారం

బోధన్‌రూరల్,ఆగస్టు15: బోధన్ గ్రామాభివృద్ధిపై వచ్చిన ఆరోపణలు నిరాధారం అని బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాగారెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు నిరాధారం అని వాటిని ఖండిస్తున్నామన్నారు. ఒక కోటి 65లక్షలకు సంబంధించి ఆధారాలను వివరించారు. అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, ఆరోపణలు నిరూపించాలని, అప్పటి వరకు సమావేశం ఏర్పాటు చేయబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రుద్ర సత్యనారాయణ, కొండ్ర వెంకటి, మాసుల శ్రీనివాస్, గంగుల దాస్, గుంత గంగాధర్, పూజారి లింగం, కుర్మ వీరన్న, సాయిలు, కమల రవి తదితరులు పాల్గొన్నారు.







అధికారులకు అవార్డుల ప్రదానం



అవార్డులు అందుకుంటున్న అధికారులు

నసురుల్లాబాద్, ఆగస్టు 15 :నసురుల్లాబాద్ ఏఎస్ఐ వెంకట్రావ్‌కి గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అతి ఉత్కృష్ట సేవా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక ఛైర్మన్ పటేల్ రామేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఏఎస్ఐ వెంకట్రావ్‌ను పోలీసులు అభినందించారు.

మద్నూర్ : మద్నూర్ మండల తహసీల్దార్ ఎం.డి.ముజీబ్ కార్యాలయ అటెండర్ పుట్ల హన్మాండ్లు ఉత్తమ అవార్డు అందుకున్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ ఇద్దరు అవార్డు అందుకున్నారు.

పెద్దకొడప్‌గల్ : విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ రాములు, కానిస్టేబుల్ రమేష్‌లకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అవార్డులు అందుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జి పటేల్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా ఏఎస్ఐ రాములు రాష్ట్రస్థాయిలో సేవా పథకం, కానిస్టేబుల్ రమేష్‌కు విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను ప్రశంసాపత్రం అందుకున్నారు.

దోమకొండ : పటేల్ రమేష్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా దోమకొండ మండలం నుంచి ముగ్గురు అధికారులు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్, ఏఎస్సై సుబ్రహ్మణ్యాచారి ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారి వారి సిబ్బంది అధికారులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

ఎల్లారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎల్లారెడ్డి డీఎస్పీ పోలీస్ సేవా పథకాన్ని అందుకున్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రచ్చ జగన్నాథ్ స్మృతిసమితి తరపున 10వ తరగతిలో మండలంలో మొదటి రెండోగ్రేడ్ పొందిన విద్యార్థులకు రచ్చ జగన్నాథ్ స్మారక ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. 9.8 జీపీఏ సాధించిన మోడల్ పాఠశాల మేనూర్ విద్యార్థులు సుర్నార్ శివాని, శివసేతన, 9.2 గ్రేడ్ పొందిన రచ్చావార్ స్రవంతిలకు నగదును పురస్కారం మద్నూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ కొండ విజయ్ ప్రధానం చేశారు.

కామారెడ్డిటౌన్ :కామారెడ్డి జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్, ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి చేతుల మీదుగా అధికారులకు ప్రశాంసపత్రాలను అందజేశారు. కలెక్టర్ ఏవో అహ్మద్, డీఈవోరాజు ,డీయంహెచ్‌వో చంద్రశేఖర్,మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్‌టీసీ డీఎం ఇందిరా, ఎస్పీ ఆఫీస్ ఏవో అప్సర్, ఎస్‌బీసీఐ జార్జ్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, సదాశివనగర్‌సీఐ సంతోష్, కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ గోదావరిలతో పాటు మొత్తం 343 మంది ఉద్యోగులకు ప్రశాంసపత్రాలు అందించారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల మంజూరు

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 15 : మండలంలోని పెద్దకొడప్‌గల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8, 9, 10 తరగతులకు చెందిన పేదింటి బాలికలకు కెనరా విద్యాజ్యోతి పథకం కింద స్కాలర్ షిప్‌లను పంపిణీ చేసినట్లు కెనరాబ్యాంక్ మేనేజర్ గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరాం సుధాకర్ సేట్ తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్ : బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు కెనరా బ్యాంకు మేనేజర్ బ్యాంకు తరపున స్కాలర్‌షిప్‌లను అంద జేశారు. కల్లూరు కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబ రుస్తున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేయాలని నిర్ణయిం చినట్లు మేనేజర్ తెలిపారు. ఈ మేరకు పలువురు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

దోమకొండ: డాక్టర్ అంబేద్కర్ కెనరా విద్యాజ్యోతి కార్యక్రమంలో బాగంగా గురువారం ఉత్తమ ప్రతిభ కనబర్చిన పేద ఎస్సీ ఎస్టీ బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందజేసినట్లు కెనరా బ్యాంక్ మేనేజర్ రాజేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుంచి 7వ తరగతి బాలికలకు రూ. 3వేలు, 8 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు రూ. 5 వేల చొప్పున అందింస్తుందని తెలిపారు. అలాగే అంబార్‌పేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆరుట్ల అనిల్ నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శరత్, సిబ్బందిపాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

లింగంపేట, ఆగస్టు 15 : మండలంలోని ముంబాజీపేట మాజీ ఎంపీటీసీ, ఆల్ ఇండియా బంజార సంఘం మండల అధ్యక్షుడు బోనాల్‌కు చెందిన గన్ను నాయక్ తల్లి ఇటీవల మృతి చెందింది. ఆయన కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురెందర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రమేష్‌తో పాటు నాయకులున్నారు.

CLASSIFIEDS

WANTED

LAB TECHNICIANS / NURSING STAFF / NIGHT DUTY LAB TECHNICIANS. (BALAJI PATHOLOGY LAB) CONTACT NO. 98481 75581,93466 05125

AJZ

మా చిత్రంలో నటించే అవకాశం

AJH-002572

CHANGE OF NAME

I, PINDI GANGAMALLAIAH (OLD NAME), H.NO. 2-9/1, PALLIKONDA (V), BHEEMGAL(M), NIZAMABAD (DIST), T.S, HAVE CHANGED MY NAME AS PINDI MALLAIAH S/O PINDI PEDDA GANGARAM (NEW NAME)

AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
కామారెడ్డి : 9985411453

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



బాన్సువాడలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పోచారం



నసురుల్లాబాద్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



బీర్కూర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై



మద్నూర్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



దోమకొండలో రైతు వేదిక వద్ద...



సీపీఐ కార్యాలయం వద్ద..



పెద్దకొడప్‌గల్‌లో..



నాగిరెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

బాన్సువాడ, ఆగస్టు 15 : భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ శాసనసభాపతి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎగురవేశారు. అలాగే ఉదయం బాన్సువాడ పట్టణంలోని నివాసంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిదంగా ప్రజాప్రతి నిధు లు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలతో కలిసి బాన్సువాడ పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● **జిల్లా కేంద్రంలో రెపరెపలాడిన జాతీయ జెండా**

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సంబురాలు గురువారం అంబరాన్నంటాయి. పట్టణంలో రాజకీయ పార్టీలు, వాణిజ్య, వ్యాపార, కుల, ప్రజా, సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ఇంటిపై జాతీయ జెండాను రెపరెపలాడించారు. కలెక్టరేట్‌లో, జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధూ శర్మ, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియచంద్రశేఖర్‌రెడ్డిలు జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపి జిల్లా పార్టీ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షురాలు అరుణతార జెండా ఎగురవేశారు. టీఎన్‌జీవోస్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు.

గాంధారి : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సతీష్‌రెడ్డి జెండావిష్కరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ర్యాలీగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పలువురు జెండాలు ఆవిష్కరించారు. గాంధారి ఎస్ఐ ఆంజనేయులు ఉత్తమఅవార్డు అందుకున్నారు.

సదాశివనగర్ : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గంగాసాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనసమర్పణ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి సంతోష్‌యాదవ్, పంచాయతీరాజ్ డిప్యూటీ కార్యాలయంలో బాల్‌లింగంలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

బిచ్కుంద : మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో సీఐ నరేష్‌బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ గోపాల్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ జాతీయజెండా ఎగురవేశారు.

రామారెడ్డి : పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ నరేష్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ సురేష్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డి, పీహెచ్‌సీలో వైద్యాధికారిణి మానస ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద జాతీయ జెండాను ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని వాడవాడల రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహేందర్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ సాయినాథ్, ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కమల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉమాకాంత్ తదితరులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

దోమకొండ : మండల కేంద్రంతో పాటు అంబార్‌పేట, గొట్టిముక్కుల, సంగమేశ్వర్, అంచనూర్, లింగుపల్లి, చింతమాన్‌పల్లి, సీతారాంపల్లి గ్రామాల్లో గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దోమకొండ తహసీల్దార్ కార్యాలయంలో సంజయ్‌రావ్, మండల పరిషత్‌లో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, అబ్కారీ కార్యాలయంలో సీఐ మధుసుదన్‌రావు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఆంజనేయులు, సీహెచ్‌సీలో సుపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, పశువైద్యశాలల్లో వైద్యులు శ్రీనివాస్, శివ, రైతు వేదిక వద్ద ఏవో పవన్ కుమార్, విండోల్లో ఛైర్మన్‌లు నాగరాజ్‌రెడ్డి, తిరుపతిగౌడ్, గడికోటలో జెండా ఆవిష్కరించారు.

బాన్సువాడ టౌన్ : పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీల నాయకులు, సంఘాల ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు. పాఠశాలల్లో విద్యార్థులు వివిధ వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బీర్కూర్ : బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ లత, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో భారతి, బీర్కూర్ గ్రామ పంచా యితీలో సెక్రటరీ గంగారాం, ఇలా ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, అన్ని గ్రామ పంచా యతీలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులు గ్రామాల్లో భారీర్యాలీలను నిర్వహించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : ఉమ్మడి మద్నూర్ మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరు పుకున్నారు. మద్నూర్, డోంగ్లి తహసీల్దార్ కార్యాల యాల్లో తహసీల్దార్లు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఆయా పార్టీల కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షులు గ్రామ పంచా యతీలలో కార్యదర్శులు ఆయా కార్యాలయాలలో అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ జెండా పండుగ నిర్వహించారు.

నసురుల్లాబాద్ : మండలంలోని ఆయా గ్రామాల తో పాటు మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, మండల అభివృద్ధి కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ దయానంద్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకటరావు, ఎస్టీ గిరిజన గురుకుల పాఠశాలలో హెచ్ఎం మాధ వరావు, జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో చిన్నారుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నాయి.

నాగిరెడ్డిపేట : ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద జాతీయజెండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ లక్ష్మణ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకర్‌చారి, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏవో విజయ్ శేఖర్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై మల్లారెడ్డి జాతీయజెండాలను ఆవిష్కరించారు.

నిజాంసాగర్ : అచ్చంపేట జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు పాల్గొన్నారు. ఉమ్మడి మండలాల్లో తహసీల్దార్, ఎంపీడీవో,పోలీస్ స్టేషన్, పీహెచ్‌సీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, పార్టీ కార్యాలయాలు, సంఘాలు, సొసైటీలు, గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, తదితర చోట్ల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

లింగంపేట : తహసీల్దార్ నరేందర్, మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చైతన్యకుమార్‌లు జెండాలు ఎగురవేశారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మండల పార్టీ కార్యాలయాల్లో మండల పార్టీల అధ్యక్షులు త్రివర్ణపథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉత్తమసేవలు అందించిన తహసీల్దార్ నరేందర్‌కు, ఏపీఎం శ్రీనివాస్‌తో పాటు వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులను అందుకున్నారు.

ఎల్లారెడ్డి : పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా, గయాజుద్దీన్, బొండ్ల సాయిలు, నాగం మాజీ జడ్పీటీసీలు, ఉషాగౌడ్, సామెల్, చింతల శంకర్, పప్పు వెంకటేశం, తిరుపతి పాల్గొన్నారు. అదే విధంగా ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో మన్నె ప్రభాకర్, డీఎస్పీ కార్యాలయంలో శ్రీనివాసులు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీహరిరాజు, తహసీల్దార్ మహేందర్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఆర్డీవో బూట్లు మోసిన అటెండర్



బాన్సువాడ ఆర్డీవో బూట్లు మోస్తున్న అటెండర్

బాన్సువాడ, ఆగస్టు 15 : బాన్సువాడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో వివాదమైంది. బాధ్యత గల హోదాలో ఉన్న బాన్సువాడ ఆర్డీవో రమేష్‌రాథోడ్ మాత్రం ఏకంగా బూట్లు వేసుకుని గద్దెనెక్కడం చర్చనీయాంశంగా మారింది. ఆర్డీవో బూట్లు అటెండర్ జెండా గద్దె నుంచి మోసుకుంటూ వెళుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో వేచి చూడాలి.

గాంధారికి క్రీడామైదానం మంజూరు

గాంధారి, ఆగస్టు 15 : మండల కేంద్రంలో క్రీడామైదానం మంజూరుకు సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ తెలిపారు. వారం క్రితం సీఎంతో కలిసి అమెరికా వెళ్లిన ఎమ్మెల్యే క్రీడామైదానం విషయం సీఎం దృష్టికి తీసుకువెళ్లగా మంజూరుకి హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థల పరిశీలన చేసుకోవాలని సూచించారని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. 5 ఎకరాల స్థల సేకరణ చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

సబ్‌స్టేషన్ ముట్టడించిన రైతులు



అధికారులను నిలదీస్తున్న రైతులు

సదాశివనగర్, ఆగస్టు 15 : మండలంలోని పద్మాజీవాడి సబ్‌స్టేషన్‌ను మోడిగాంకు చెందిన రైతులు గురువారం ముట్టడించి నిరసన తెలిపారు. కరెంట్ సరఫరాలో అంతరాయం, సిబ్బంది విధుల పట్ల ఆగ్రహించిన రైతులు విద్యుత్ సిబ్బందిని నిలదీశారు. వర్షాలు సక్రమంగా కురువక బోర్లపై ఆధారపడి వరినాటు వేసుకుంటే కరెంటు కోతల వల్ల సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన విద్యుత్ సక్రమంగా సరాఫరా చేయాలని లేదంటే ఆందోళన చేస్తామని అధికారులకు తెలిపారు.

దోమకొండలో పశువులకు చికిత్స

దోమకొండ, ఆగస్టు 15 : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గురువారం వైద్యులు శ్రీనివాస్, శివ చికిత్స నిర్వహించారు. గేదె గర్భసంచిని పరిశీలించారు. తగిన చికిత్సలు చేశారు. గేదె పట్ల తీసుకోవాల్సి జాగ్రత్తలపై రైతుకు వైద్యులు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది రమేష్, గోపాలమిత్ర సిబ్బంది, పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుకు బహుమతి ప్రదానం



దోమకొండ బహుమతి అందజేస్తున్న వైద్యులు

దోమకొండ, ఆగస్టు 15 : మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న కె. నర్సింలకు గురువారం ఆసుపత్రి సుపరింటెండెంట్ వెంకటేశ్వర్లు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నర్సింలు విధుల పట్ల అంకితభావంతో ఉంటూ, రోగుల పట్ల మర్యాద, సక్రమంగా పనితీరు కనబరచినందుకు బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు దివ్య, శ్రీవాణి, సురేఖ, మీనా, సిబ్బంది వినయ్, సురేష్, శంకర్, నర్సులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

బీర్కూర్, ఆగస్టు 15 : ఉన్నత చదువులు చదువుకోడానికి ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందజేస్తామని పాఠశాల పూర్వవిద్యార్థి ఎన్ఆర్ఐ శ్రీలత ప్రకటించారు. గురువారం బీర్కూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. శ్రీలత బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి వరకు విద్యను అభ్యసించారు. ప్రస్తుతం ఆమె అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. తాను చదువుకున్న పాఠశాలకు తనవంతుగా ఏదైనా మంచి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తానన్నారు. బీర్కూర్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు రాధాకృష్ణకు ఈ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు.

నర్సింగ్‌రావుపల్లిలో శవం లభ్యం

నిజాంసాగర్, ఆగస్టు 15: మండలంలోని నర్సింగ్‌రావుపల్లి జాతీయ రహదారిపై ఉన్న లెవెల్ బ్రిడ్జి కింద సుమారు 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి శవాన్ని గురువారం పోలీసులు గుర్తించారు. సుమారు 15 రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని, శరీరంపై తెల్లని షర్టు, తెల్లని ధోతి ధరించి ఉన్నాడన్నారు. శవం కుళ్లిపోయిందని, ఎలాంటి ఆనవాళ్లు లేవన్నారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 8712686172, రూరల్ సీఐ 8712686170 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
శాంతి	ఓసీ
దర్శన్	మురారి
ప్రియా 70	కల్కి
ప్రియా 35	కమిటీ కుర్రోళ్లు

బాన్సువాడ	
మహేశ్వరి	మిస్టర్ బచ్చన్
వెంకటేశ్వర	తుఫాన్ (మార్నింగ్‌షో)
	కమిటీ కుర్రోళ్లు

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	150	180
వెన్‌కాబ్(కిలో)	130	160	190